పూరేడు గుట్ట జాతరలో కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్సీ సిరికొండ

మినీ జాతరలను విజయవంతం చేయాలి

చిట్యాల/మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 21 : నియోజకవర్గంలోని సమ్మక్క, సారలమ్మ మినీ మేడారం జాతరలను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం చిట్యాల మండలం వెంచరామి శివారులో పూరేడు గుట్ట, మొగుళ్లపల్లి మండలం ములకలపల్లిలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న జాతరలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లుల ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపైన ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎంపీడీవో రామయ్య, ఎంపీవో రామకృష్ణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్, ఎర్రబెల్లి పున్నంచందర్, తక్కళ్లపల్లి రాజు, నడిగోటి రాము, రఫీ, సదాశివరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

దర్శించుకున్న ఎమ్మెల్సీ సిరికొండ

పూరేడు గుట్ట, ములకలపల్లి మినీ జాతరలను బుధవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నైనాపాకలోని నాపాక ఆలయాన్ని సందర్శించి శ్రీలక్ష్మీనరసింహస్వామికి మొక్కులు చెల్లించారు. ఆయన వెంట టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చింతల రమేశ్, పుల్లూరి సతీశ్, కచ్చు మల్లేశ్, సిద్దంకి భాస్కర్, దొడ్డె శంకర్, జన్నె యుగేంధర్, గురుకుంట్ల కిరణ్, చదువు అన్నారెడ్డి, పెంతల రాజేదర్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు

జంపన్నను తాకుతూ గద్దెల పైకి వస్తున్న సారలమ్మ

సారలమ్మ ఆలయం వద్ద ఆదివాసీల సంప్రదాయ నృత్యాలు, సారలమ్మను తొడ్కొని వస్తున్న మంత్రి సీతక్క, ఐటీడీవో పీవో అంకిత్, అధికారులు

దామెరకుంటలో కంకవనం తీసుకొస్తున్న భక్తులు

అమ్మవార్ల జాతరలు ప్రారంభం

కాటారం, ఫిబ్రవరి 21 : మండలంలో బుధవారం సమ్మక్క, సారలమ్మ మినీ మేడారం జాతరలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దామెరకుంట, గంగారం, పోతుల్వాయి, దేవరాంపల్లి, వీరాపూర్, మేడిపల్లి, చింతకాని తదితర ప్రాంతాల్లో నిర్వాహకులు, భక్తులు అడవికి వెళ్లి తల్లులకు ప్రతీకగా చెప్పుకునే కంకవనాన్ని తెచ్చి డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య సారలమ్మను గద్దెపై ప్రతిష్టించారు. భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యంతో పాటు కానుకలు సమర్పించారు. అనంతరం పలువురు తమ ఎత్తు బంగారం(బెల్లం)సమర్పించడానికి మేడారం మహాజాతరకు తరలివెళ్లారు.

అత్యవసర సేవలు నిమ్మలం

దవాఖానలో చికిత్స పొందుతున్న మల్లేశ్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 21 : జాతరలో భక్తులకు అందాల్సిన అత్యవసర సేవలు ఆలస్యమవుతున్నాయి. జంపన్నవాగు వద్ద కొయ్యూరుకు చెందిన కొలకాని మల్లేశ్‌కు ఫిట్స్ వచ్చి కిందపడడంతో తలకు బలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా రావడంలో ఆలస్యమైంది. వైద్యశాలకు తీసుకెళ్లడానికి మూడు గంటల సమయం పట్టిందని బాధితులు తెలిపారు. అలాగే సాయి వర్ష అనే బాలుడు కడుపు నొప్పితో అస్వస్థతకు గురికాగా అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించారు.

క్యూలో ఒకరికి గుండెనొప్పి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 21 : అమ్మవార్లను దర్శించుకునేందుకు బుధవారం క్యూలో వెళ్తున్న పెద్దపల్లికి చెందిన మల్లయ్యకు గుండెనొప్పి వచ్చింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడడంతో రెస్క్యూ టీం కృత్రిమ శ్వాస అందించి పక్కనే ఉన్న వైద్యశాలకు తరలించింది.

మానవత్వం చాటిన పోలీసులు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21 : భూపాలపల్లి పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మేడారం జాతర సందర్భంగా భూపాలపల్లి మండలం కమలాపూర్ నుంచి దూదేకులపల్లి వరకు వన్‌వే ఏర్పాటు చేశారు. అయితే బుధవారం చికెన్‌పల్లికి చెందిన గర్భిణి బీ సమత దవాఖానకు వెళ్లేందుకు రాగా, భూపాలపల్లి వైపు వాహనాలు లేక ఇబ్బంది పడింది. ఈ విషయం తెలుసుకున్న సీఐ నరేశ్‌కుమార్ పోలీసు వాహనంలో సమతను భూపాలపల్లి ఏరియా దవాఖానకు పంపించారు.

జాతరలో న్యాయసేవ స్టాల్

స్టాల్‌ను ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు

ములుగు రూరల్, ఫిబ్రవరి 21 : ములుగు న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో మేడా రంలో ఏర్పాటు చేసిన లీగల్ ఎ యిడ్ స్టాల్‌ను జిల్లా ప్రధాన న్యా యమూర్తి పి.వి.పి లలిత శివజ్యోతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లీగల్ స్టాల్‌లో భక్తులకు చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మాధవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సౌఖ్య పాల్గొన్నారు.

రామప్పలో కరెంట్ లేక భక్తుల ఇబ్బందులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 21: మేడారం భక్తులు రామప్ప దేవాలయాన్ని అధిక సంఖ్యలో సందర్శిస్తున్నా ఆలయం ముందు కరెంట్ లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయం లోపల గార్డెన్‌లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో లైటింగ్ ఏర్పాటు చేశారు. అయితే గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆలయం ముందు, పార్కింగ్ ఏరియా, రహదారి వెంట లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ పనులు పూర్తిచేయలేదు. దీంతో సాయంత్రం వేళ రామప్పకు వచ్చిన భక్తులు ఇబ్బంది పడ్డారు. భక్తుల నుంచి జీపీ పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నదని, సౌకర్యాలు మాత్రం కల్పించలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గట్టమ్మ వద్ద పోటెత్తిన భక్తులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 21 : గట్టమ్మ దేవాలయం మేడారం భక్తులతో కిక్కిరిసింది. మొదటి మొక్కులు తల్లికి సమర్పించారు. ఆలయ ఆవరణలోని సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద పసుపు, కుంకుమలు, చీర, రవికతో మొక్కులు చెల్లించుకున్నారు.

గట్టమ్మ వద్ద భక్తుల కోలాహలం

ట్రైబల్ ఆర్ట్ హ్యాండ్లూమ్స్ సమ్మేళనం ప్రారంభం

తాడ్వాయి, ఫిబ్రవరి 21 : మేడారంలోని హరితహోటల్ ప్రాంగణంలోని మీటింగ్ హాల్‌లో ట్రైబల్ ఆర్ట్ హ్యాండ్లూమ్స్ సమ్మేళనాన్ని బుధవారం మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహాజాతర సందర్భంగా ఈ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోని వివిధ రకాల ట్రైబల్ ఆర్ట్స్, హ్యాండ్లూమ్స్, హాండీక్రాఫ్ట్స్ తదితరాల ప్రదర్శన ఉంటుందన్నారు. పలు రాష్ట్రాలకు చెందిన 20 మంది ట్రైబల్ కళాకారులు తయారు చేసిన దుస్తులు, వస్తువుల అమ్మకం జరపనున్నట్లు వివరించారు. సెంట్రల్ టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన థీమ్ పేవిలియన్‌లో దేశ ఎలోని గిరిజన సంప్రదాయ, సంస్కృతులు, కళాఖండాలను సైతం ప్రదర్శించనున్నట్లు మంత్రి వివరించారు.

ట్రైబల్ ఆర్ట్ హ్యాండ్లూమ్స్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

ప్రకటన

ఇందుములముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అగు శ్రీమతి తలకోటి వందన W/o రమేష్, వయస్సు 37సంవత్సరాలు, వృత్తి: ఉద్యోగి, నివాసం, ఇ. నెం. 7-229/A/1, రెడ్డి కాలనీ, భూపాలపల్లి, జయశంకర్ జిల్లా. నా యొక్క క్లయింటు నివాస ప్లాటు డాక్యుమెంటు రిజిస్ట్రేషన్ దస్తావేజు నెం. 215/2014 సర్వే నెం.414 రెడ్డి కాలనీ, భూపాలపల్లి లోని దస్తావేజు డాక్యుమెంటు తేదీ 16-05-2023 రోజున ఇల్లు ఖాళీ చేసిన సమయం లో పోయినవి. ఇట్టి డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు ఏడు రోజుల్లోపు తెలియజేయగలరనీ మనవి.

ఇట్లు
పారనంది సురేందర్
అడ్వకేట్
R/o 7-36, సెల్ టవర్ పక్కన,
భూపాలపల్లి టౌన్,
జయశంకర్ జిల్లా – 506169.
సెల్: 9902639967

ఘనంగా ఆదివాసీ ఇలవేల్పుల సమ్మేళనం

తరలివచ్చిన వివిధ కోయగూట్లకు చెందిన గిరిజనులు

మంగపేట, ఫిబ్రవరి 21 : మేడారంలో ఆదివాసీ ఇలవేల్పుల సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతల నుంచి ఆదివాసీలు పడిగెలు, డోలు వాయిద్యాల నడుమ గిరిజన నృత్యాలతో మేడారం చేరుకున్నారు.గిరిజన మ్యూజియం సమీపంలో వందలాది గిరిజనులు సమ్మేళనంలో పాల్గొని సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం తలపతులు, అర్తిబిడ్డలు తమ ఇలవేల్పుల(కులదేవతలకు)కు పూజలు చేసి, కోయ పురాణం, డోలు గుడ్డపై ఉన్న బిరుదలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఆదివాసీ ఇలవేల్పుల సమ్మేళన కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, నాగుల శ్రీరాములు, చందా వీరయ్య, కుర్సం నాగేశ్వర్ రావు, శంకర్‌రావు, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, జగపతి, తలపతులు, 3 నుంచి 7వ గోటుకు చెందిన ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

పడిగెలతో చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఆదివాసీలు

వరద బాధితులను ఆదుకుంటాం

భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21 : మోరంచపల్లి వరద బాధితులను ఆదుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లిలో వరద బాధిత కుటుంబాలకు పాడి పశువులను కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదల కారణంగా నష్ట పోయిన వారి వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. భారీ వర్షాలతో నియోజకవర్గంలో 124 చెరువులు తెగిపోయాయని, వాటికి మరమ్మతులు చేపట్టనున్నామన్నారు. పూర్తి స్థాయిలో ఇండ్లు కోల్పోయిన 18 మంది చెంచు కుటుంబాలకు కలెక్టర్ స్థలాలు కేటాయిస్తే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ మోరంచపల్లి వరద బాధితులను ఆదుకున్నామన్నారు. వరదల్లో పాడిపశువులను కోల్పోయిన రైతులకు వాటిని ఉచితంగా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీవీహెచ్ శ్రీదేవి, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

వైద్య సేవలందించడం అదృష్టం

పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రిలో నూతనంగా నియామకమైన 203 మంది నర్సులకు ఏర్పాటు చేసిన దిశా నిర్దేశం కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా త్వరలో బోరు వేయిస్తానని, విద్యుత్ అంతరాయం కలుగకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపైనే మొరం పోసి నేర్పకుండా వదిలేసిన మట్టికుప్పలు

ఆదమరిస్తే అంతే..!

గోవిందరావుపేట, ఫిబ్రవరి 21 : రహదారులకు ఇరువైపులా పోసిన మొరం కుప్పలతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. జాతర అభివృద్ధి పనుల్లో భాగంగా చింతల్ క్రాస్ నుంచి ఎల్బాక దారిలో సీసీరోడ్డు నిర్మించారు. మొరం పోసిన కాంట్రాక్టర్ చదును చేయకపోవడంతో సగం మట్టి రోడ్డుపైనే ఉంది. దీంతో రాత్రివేళల్లో వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎలా అర్థమవుతుందని, అధికారులు సైతం పట్టించుకోకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475
NTW-000

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

CHANGE OF NAME

I, the under signed BOPPISHETTI SULOCHANA (New Name) previously called BOBBISHETTI SULOCHANA (Old Name) and Residing at Flat No. C4, Ganesh Apartments, KLN Reddy Colony, Hanamkonda, Hanumakonda District-506001 T.S, India., and solemby declare.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మంత్రి కొండా సురేఖ

ఆత్మగౌరవానికి ప్రతీక మేడారం జాతర

ములుగు రూరల్, ఫిబ్రవరి 21 : తెలంగాణ సంస్కృతి, వైవిధ్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక మేడారం మహాజాతర అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతర సందర్భంగా సమ్మక్క – సారక్కల నామస్మరణతో తెలంగాణ రాష్ట్రమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. ఆత్మగౌరవమే ఆభరణంగా బతుకుతున్న తెలంగాణ బిడ్డలకు సమ్మక్క – సారలమ్మలే స్ఫూర్తి అని తెలిపారు. మేడారం జాతరకు జాతీయ హోదా తెచ్చేందుకు ప్రభుత్వం తరపున కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

జాతరలో 'రెడ్‌క్రాస్' సేవలు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 21: మేడారం మహాజాతరలో భక్తులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వలంటీర్ల సేవలు బుధవారం ములుగు డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. జాతర పరిసరాల్లో, క్యూలైన్లలో, అత్యవసర పరిస్థితుల్లో, అమ్మవార్లు గద్దెల వద్దకు వచ్చే సమయంలో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా సేవలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మేడారం పరిసరాల్లో ట్రాఫిక్ జాం

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 21 : మేడారానికి బుధవారం సాయంత్రం నుంచి భక్తులు వస్తుండడంతో ట్రాఫిక్ జామ్ అయింది. సారలమ్మ గద్దెకు చేరుకునే సమయానికి భక్తులు, వీఐపీల వాహనాలు ఎక్కువగా రావడంతో పోలీసులు చెక్ పోస్టుల వద్దే నిలిపివేశారు. దీంతో విధులకు వెళ్తున్న ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు.. ఒక దశలో అంబులెన్స్‌కు దారి దొరకని పరిస్థితి నెలకొంది. గంటకు పైగా భక్తులు ఇబ్బందులుపడ్డారు.

అదుపు తప్పి వాహనం బోల్తా

- ముగ్గురికి గాయాలు
- మేడారం వెళ్లి వస్తుండగా ఘటన

కాటారం (మహాముత్తారం), ఫిబ్రవరి 21 : మహాముత్తారం మండలం యామన్‌పల్లి–నిమ్మగూడెం అటవీ ప్రాంతంలో కాటారం–మేడారం రహదారిపై బుధవారం బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తాపడగా ముగ్గురు గాయపడ్డారు. అమ్మవార్ల దర్శనానికి మేడారం వెళ్లి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకోగా, పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామానికి చెందిన రుక్మిణి, తిరుపతి, లక్ష్మికి గాయాలయ్యాయి. వారిని 108లో భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు.

బోల్తా పడ్డ బొలెరో వాహనం

సంచులను విడుదల చేస్తున్న కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్

క్లాత్ సంచులనే వినియోగించాలి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 21 : మేడారంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని జాతర ప్రత్యేకాధికారి కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్ కోరారు. ఈ మేరకు జాతరలో క్లాత్ సంచులను బుధవారం విడుదల చేశారు. భక్తులు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడం వల్ల జాతర కాలుష్యం బారిన పడుతోందన్నారు. అందరూ క్లాత్ సంచులు వాడాలని వారు కోరారు. ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్‌కుమార్, డీపీఎం సతీశ్, ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడారంలో విదేశీయులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 21 : సమ్మక్క–సారలమ్మను బుధవారం పోలండ్ దేశస్తులు దర్శించుకున్నారు. జాతర విశిష్టతను తెలుసుకున్న జాను, మ్యాచెస్ జంపన్నవాగు, గద్దెలు, చిలుకలగుట్ట తదితర ప్రాంతాల్లో సందర్శించారు. రఘు అనే వ్యక్తి ద్వారా దర్శనం చేసుకున్నారు. అతి పెద్ద జాతర వైభవంగా జరుగుతున్న విషయం తెలుసుకుని ఇక్కడికి వచ్చినట్లు వారు చెప్పారు.

జాతరలో పోలండ్ దేశస్తులు జాను, మ్యాచెస్

అమ్మవార్లకు ఎమ్మెల్యే పల్లా మొక్కులు

ములుగురూరల్, ఫిబ్రవరి 21 : సమ్మక్క–సారలమ్మను బుధవారం మధ్యాహ్నం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు పూజారులు స్వాగతం పలుకగా బంగారం సమర్పించి గిరిజన సంప్రదాయం ప్రకారం మొక్కులు చెల్లించారు. ఆయన వెంట ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుధీర్ ఉన్నారు.

అమ్మవార్లకు మొక్కులు చెల్లించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే పల్లా

రామప్పలో వైద్య శిబిరం

వెంకటాపూర్, ఫిబ్రవరి 21 : రామప్పలో మేడారం భక్తుల సౌకర్యార్థం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా టీబీ, క్షయ అధికారి డాక్టర్ పోరిక రవీందర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడాతూ భక్తుల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీకాంత్, భవ్య, సీహెచ్‌వో సదానందం, ఏఎన్ఏం స్వర్ణలత, ఆశ కార్యకర్తలు సంధ్య, సరిత పాల్గొన్నారు. అలాగే దేవాలయంలో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మంచినీటి తహసీల్దార్ వీరభద్రం, ఈవో బిళ్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు పింగిలి నాగరాజు మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు వద్దిరాజు తేజస్విని, కృష్ణ, స్రవంత్ సహకారంతో భక్తులకు మంచినీరు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి శ్రీహరి, అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్, సిబ్బంది అవినాశ్‌రెడ్డి, ఎం సంతోష్, జీ సంతోష్, రత్నకుమారి, దామోదర్, స్వప్న, స్రవంతి పాల్గొన్నారు.

భక్తుల నుంచి టోల్ వసూలు

వెంకటాపూర్, ఫిబ్రవరి 21 : జవహర్‌నగర్‌లోని టోల్ ప్లాజా వద్ద భక్తుల నుంచి టోల్ వసూలు చేస్తున్నారని, దీనిపై అధికారులు స్పందించాలని బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కోగిల మహేశ్ ఒక ప్రకటనలో కోరారు. జాతర సందర్భంగా నాలుగు రోజులు టోల్ వసూలు చేయొద్దని ప్రభుత్వం ప్రకటించింది. అయినా నిబంధనలకు విరుద్ధంగా బుధవారం టోలు వసూలు చేస్తున్నారని, వాహనాలు ఆగడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందని, కలెక్టర్ స్పందించాలని కోరారు.